RNI-TELTEL/2017/72695

19 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :226

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



- కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్లు స్వాహా.. బీఆర్ఎస్ సర్కార్‌పై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణలో ఎన్నికల కోలాహలం
- ములుగులో కాంగ్రెస్ బహిరంగ సభ
- హాజరైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా

## ఈ ఎన్నికలు దొరల తెలంగాణ,ప్రజల తెలంగాణకు

# మధ్య పోరు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ములుగు జిల్లాలో కాంగ్రెస్ తలపెట్టిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ.. ఈ సారి తెలంగాణలో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు జరగబోతున్నాయని అన్నారు. అభివృద్ధి అనే గ్యారంటీతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. బీఆర్ఎస్‌కు రోజులు చెల్లాయని.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని జోస్యం చెప్పారు. కేసీఆర్ ఎన్నికలప్పుడు ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేయకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని ఫైర్ అయ్యారు. ధరణి పోర్టల్ అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వేల కోట్లు జేబుల్లో వేసుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఇస్తామన్న మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఎవరికి అయిన వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య పోరు అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు.

వివరాలు 2లో..


## రాజకీయంగా నష్టపోతామని తెలిసినా మీ ఆకాంక్ష నెరవేర్చాం

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ.. రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేలు : ప్రియాంక గాంధీ

తెలంగాణ ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు ప్రియాంక గాంధీ. ములుగులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలోఆమె మాట్లాడారు. సోనియా గాంధీ దురదృష్టితో, ఎలాంటి రాజకీయ లబ్ధి కోసం ఆలోచించకుండా తెలంగాణ

వివరాలు 2లో..

# కాంగ్రెస్ హయాంలో అంతా కరెంటు కోతలే



మాయ మాటలు చెప్పే వాళ్ళు వస్తారు..

తెలంగాణ బిడ్డలను కాల్చి చంపింది ఎవరో గుర్తు పెట్టుకోవాలి

ఉద్యమం ప్రారంభించినప్పుడు ప్రతి ఒక్కరు హేళనగా మాట్లాడారన్న కేసీఆర్

కాంగ్రెస్ ఉద్యమంలో కలిసి రాలేదని ఆరోపణ

యాభై ఏళ్ల పాటు తెలంగాణను ఇబ్బంది పెట్టింది ఎవరో ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

## నేడు తిరుమలలో గరుడ సేవ...

# టీటీడీ విస్తృత ఏర్పాట్లు

తిరుమల క్షేత్రంలో కొనసాగుతున్న దసరా బ్రహ్మోత్సవాలు

ఈ సాయంత్రం స్వామివారికి సర్వ భూపాల వాహన సేవ

రేపు గరుడ సేవకు లక్షలాదిగా తరలివస్తారన్న భూమన

ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తిరుమల క్షేత్రం శ్రీవారి దసరా బ్రహ్మోత్సవాలతో పులకించిపోతోంది. ఈ సాయంత్రం స్వామివారికి సర్వ భూపాల వాహన సేవ నిర్వహించారు. నేడు ఎంతో ప్రశస్తమైన గరుడ సేవ జరగనుంది. స్వామివారు గరుడ వాహనంపై నాలుగు తిరుమాడ వీధుల్లో విహరించనున్నారు. గరుడ సేవ నేపథ్యంలో భారీ ఏర్పాట్లు చేసినట్టు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. రేపటి గరుడ సేవకు లక్షలాదిగా భక్తులు తరలివస్తారని, టీటీడీ ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. భక్తులు చిన్న అసౌకర్యానికి కూడా గురికాకుండా తిరుమల క్షేత్రంలో శ్రీవారిని

వివరాలు 2లో..

# ఇజ్రాయెల్‌కు అండగా ఉంటాం...

## గాజాకు 100 మిలియన్ డాలర్ల సాయం అందిస్తున్నాం

గాజా, వెస్ట్ బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల మానవతా సాయం

ఇజ్రాయెల్ ప్రధానితో భేటీ అనంతరం సాయం ప్రకటన చేసిన బైడెన్

ఇజ్రాయెల్ ఒంటరి కాదన్న జో బైడెన్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇజ్రాయెల్ ప్రతిదాడితో గాజాలో తినడానికి తిండి, తాగడానికి నీరు లేని పరిస్థితి నెలకొం ది. వెస్ట్ బ్యాంకులో నివసిస్తోన్న పాలస్తీనీయుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్... గాజా, వెస్ట్ బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల మానవతా సాయాన్ని ప్రకటించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుతో భేటీ అయిన బైడెన్ సమావేశం అనంతరం ఈ ప్రకటన చేశారు. ఇరువర్గాల మధ్య భీకర పోరు నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన పది లక్షల మందికి పైగా ప్రజలకు, యుద్ధ ప్రభావిత పాలస్తీని యన్లకు తాము చేసిన సాయం ఉపయోగపడుతుందని బైడెన్ అన్నారు. అయితే తమ సాయం హమాస్ లేదా ఇతర తీవ్రవాద సంస్థలకు కాకుండా ప్రజలకు అందేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇజ్రాయెల్ ఒంటరి కాదని, అమెరికా ఉన్నంత వరకు ఆ దేశానికి అండగా ఉంటామన్నారు. అయితే పాలస్తీనాలో మెజార్టీ ప్రజలకు హమాస్‌తో అసలు సంబంధం లేదన్నారు.





## ఏడు దేశాలకు బాస్మతీయేతర బియ్యం ఎగుమతులకు

# కేంద్రం అనుమతి

నేపాల్, మలేషియా, కామెరూన్, పిలిప్పీన్స్ తదితర దేశాలకు ఎగుమతి

నేషనల్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ కింద అనుమతిస్తున్నట్లు వెల్లడి

దేశీయంగా సరఫరా కోసం జులై 2న నిషేధం విధించిన ప్రభుత్వం

హైదరాబాద్(శుభ తెలంగాణ): బాస్మతీయేతర బియ్యాన్ని మరో ఏడు దేశాలకు ఎగుమతి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. నేపాల్, కామెరూన్, కోట్ డి ఐవోయిర్, రిపబ్లిక్ ఆఫ్ గినియా, మలేషియా, పిలిప్పీన్స్, సీషెల్స్‌లకు బాస్మతీయేతర తెల్ల బియ్యాన్ని వివిధ పరిమాణాలలో ఎగుమతి చేయడానికి అనుమతించింది. ముఖ్యంగా, దేశీయంగా ధరలను అదుపు చేసేందుకు,

వివరాలు 2లో..

## గంగులపై పోటీ చేస్తే ఏం జరుగుతుందో కాంగ్రెస్, బీజేపీలకి బాగా తెలుసు



- కరీంనగర్ లో బీజేపీ ప్రజాశీర్వాద సభ
- మతం పేరుతో చిచ్చుపెట్టేందుకు అనేకమంది యత్నిస్తున్నారన్న కేటీఆర్
- మోదీ ఎవరికి దేవుడో చెప్పాలని వ్యాఖ్యలు
- గంగులపై పోటీ అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలును కట్టేసినట్టేనని వెల్లడి

వివరాలు 2లో..



## సంక్షేమ పథకాల పేరుతో దోచుకున్నరు.. బీఆర్ఎస్ హామీలు పేపర్లకు పరిమితం

హైదరాబాద్(శుభ తెలంగాణ): సంక్షేమ పథకాల పేరుతో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందన్నారు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. దళి తబంధు, బీసీ బంధు, గిరిజన బంధు పేరుతో పేదల ను మోసం చేసిందన్నారు. మోసాలు చేయడంలో, అబద్దాలు మాట్లాడటంలో కల్వకుంట్ల ఫ్యామిలీకి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు కాషాయ కండువా

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
19 అక్టోబర్ 2023
www.subhatelangana.in



# కాంగ్రెస్ హయాంలో అంతా కరెంటు కోతలే

తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఆయా పార్టీలు ప్రచారంలో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నియోజకవర్గాల్లో ప్రచారం మొదలుపెట్టారు. ఈ క్రమంలో నేడు మేడ్చల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాయ మాటలు చెప్పే వాళ్ళు వస్తారని, తెలంగాణ బిడ్డలను కాల్చి చంపింది ఎవరు గుర్తు పెట్టుకోవాలన్నారు. అందరూ బీఆర్ఎస్‌కి అండగా ఉండాలని ఆయన కోరారు. కాంగ్రెస్ హయాంలో అంతా కరెంటు కోతలేనని, కాళేశ్వరం, పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్ట్‌లతో నీటి సమస్య పోయిందన్నారు. మేడ్చల్‌తో పాటు పలు నియోజకవర్గాలు మిని భారత్ లాంటివని, హైదరాబాద్ పరిసరాల్లో ఉండే నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్. తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి బీమా సదుపాయం అని మేనిఫెస్టోలో పెట్టుకున్నామన్నారు అధికారంలోకి వచ్చిన తరవాత మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి స్కీం అమలు చేస్తామన్నారు. మేడ్చల్ నియోజకవర్గంను మోసే శక్తి మల్లారెడ్డికి మాత్రమే ఉందని, మేడ్చల్ జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఒక్క మేడ్చల్‌లోనే తాగునీటి కోసం ప్రభుత్వం రూ.350 కోట్లు ఖర్చు చేసిందని, 26వేలు, 2బీహెచ్‌కే ఇళ్లను పంపిణీ చేసిందని, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను ఉచితంగా లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధమైందని ముఖ్యమంత్రి తెలిపారు. "మేము ప్రారంభించిన అభివృద్ధి కొనసాగాలి. ఎందుకంటే ఐదు దశాబ్దాలుగా మనల్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతరులు మమ్మల్ని ద్వితీయ శ్రేణి పౌరులలా చూసుకున్నారు" అని కేసీఆర్ అన్నారు. "తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనని గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి సవాల్ విసిరినప్పుడు కాంగ్రెస్ నేతలు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. 1956లో మా నాయకులు చేసిన చిన్న పొరపాటు దశాబ్దాలుగా మనల్ని వెంటాడుతోంది" అని కేసీఆర్ ఎత్తిచూపారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు చేసే తప్పుడు వాగ్దానాలపై మేడ్చల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రాజకీయంగా నష్టపోతామని తెలిసినా మీ ఆకాంక్ష నెరవేర్చాం

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చారని చెప్పిన ప్రియాంక.. తెలంగాణ కోసం కాంగ్రెస్ రోడ్ మ్యాప్ వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా ప్రజల ఆకాంక్షలకే విలువ ఇచ్చిందని తెలిపారు. తెలంగాణలో 40వేల మందికి పైగా నిరుద్యోగులు ఉన్నారని చెప్పారు ప్రియాంక. అధికారంలోకి రాగానే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని తెలిపారు. కనీస పంటలకు మద్దతు ధర పెంచుతామని చెప్పారు. ప్రతి ఎకారకు ఏడాది రూ.15 వేలు ఇస్తామని, భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని తెలిపారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ముందుకు వస్తుందని అధికారంలోకి రాగనే వాటిని అమలు చేస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో అధికారంలోకి రాగానే వాటిని అమలు చేశామన్నారు.

## గంగులపై పోటీ చేస్తే ఏం జరుగుతుందో కాంగ్రెస్, బీజేపీలకి బాగా తెలుసు

**హైదరాబాద్ :** కరీంనగర్ లో బీఆర్ఎస్ ప్రజాశీ ర్వాద సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, మతం పేరుతో చిచ్చు పెట్టేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ఎప్పుడూ మతం పేరుతో రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు. కరీంనగర్ నుంచి గెలిచిన ఎంపీ ఏ ఒక్క పనైనా చేశారా? అని పరోక్షంగా బండి సంజయ్ ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మోదీ ఎవరికి దేవుడో బండి సంజయ్ చెప్పాలని ప్రశ్నించారు. మోదీ చెప్పిన రూ.15 లక్షలు వచ్చిన వారు బీజేపీకి, రైతు బంధు వచ్చిన వారు బీఆర్ఎస్ కు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇక, కరీంనగర్ లో గంగుల కమలాకర్ పై పోటీ అంటేనే పారిపోతున్నారని, గంగులపై పోటీ చేస్తే ఏం జరుగుతుందో కాంగ్రెస్, బీజేపీకి బాగా తెలుసని ఎద్దేవా చేశారు. గంగులపై కరీంనగర్ లో పోటీ అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలును కట్టేసినట్టేనని చమత్కరించారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

కేసీఆర్ పాలనలో కరీంనగర్ అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. రాష్ట్రాన్ని ఢిల్లీ పాలకుల చేతిలో పెడితే నాశనమవుతుందని అన్నారు. కరీంనగర్ లో మేం ఎన్ని పనులు పూర్తి చేశామో చూడాలి... కరీంనగర్ లో తాగునీటి సమస్యను పరిష్కరించాం అని కేటీఆర్ వెల్లడించారు. మళ్లీ అధికారంలోకి వస్తే పింఛను రూ.5 వేలు చేస్తామని చెప్పారు. వెయ్యి గురుకులాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. బీఆర్ఎస్ పాలనలో పల్లెలు బాగుపడుతున్నాయని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## ఈ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య పోరు

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. బీజేపీ అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ములుగులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాజకీయ లాభ, నష్టాలను పక్కన పెట్టి తెలంగాణ ఇచ్చామని రాహుల్ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చామన్న ఆయన.. ఏ పార్టీ కూడా తనకు నష్టం జరిగేలా నిర్ణయం తీసుకోదన్నారు. కాంగ్రెస్ మాత్రం తనకు నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చిందన్నారు. దళితులకు 3 ఏకరాల పేరుతో బీఆర్ఎస్ మోసం చేసిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. ధరణి పోర్టల్ తో కేసీఆర్ మీ భూములు లాక్కుండని, కాళేశ్వరం పేరుతో మీ జేబులోంచి లక్షల కోట్లు లాక్కున్నాడని ఆరోపించారు. రైతులకు కనీసం రుణమాఫీ కూడా చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని అన్నారు రాహుల్ గాంధీ. సీఎం కేసీఆర్ పై ఆరోపణలు చేస్తారు కానీ విచారణ చేయరని విమర్శించారు.

## సంక్షేమ పథకాల పేరుతో దొచుకున్నరు.. బీఆర్ఎస్ హామీలు పేపర్లకు పరిమితం

- మొదటి పేజీ తరువాయి

కప్పుకున్నారు. పాలకుర్తి బీఆర్ఎస్ జడ్పీటీసీ కందుల సంధ్యారాణి సహా..రెండు నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి సమక్షంలో పార్టీలో చేరారు. విద్యా , ఉద్యోగాల్లో గిరిజనులకు అన్యాయం జరుగుతోందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని అటకెక్కించారని మండిపడ్డారు. విద్యా, వైద్య రంగానికి బడ్జెట్ లో నిధులు కోత పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిపై బీఆర్ఎస్ మాట్లాడటం లేదని...ఇచ్చిన హామీలు పేపర్లకే పరిమితమయ్యాయని చురకలంటించారు. ఎట్టిపరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో అన్ని విషయాల్లో కేసీఆర్ వైఫల్యం చెందారని..కేసీఆర్ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వచ్చారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. 1969లో 300 మందికిపైగా చనిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. మలిదశ ఉద్యమంలో 1200 మంది తెలంగాణ బిడ్డలు చనిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పార్టీలని..ఈ రెండు పార్టీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. ఆ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. చేయి గుర్తుకు ఓటేసిన పాపానికి కర్ణాటకలో కాంగ్రెస్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని చురకలంటించారు. తెలంగాణలో బీజేపీ విజయం సాధిస్తుందని... సకల జనుల తెలంగాణ కోసం బీజేపీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలు తో ప్రచారం ప్రారంబించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి....






సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు దూకుడు మొదలైంది.

కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలు ప్రచార కార్యక్రమములో భాగంగా అనంతగిరి మండలం కొత్తగూడెం, గొండ్రియాల గ్రామాలలో టిపిసిసిసి ఉపాధ్యక్షురాలు ,కోదాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి పాల్గొన్నారు. కొత్తగూడెం, గొండ్రియాల, శాంతినగర్, లకారం గ్రామలలోని ప్రజలతో సోనియాగాంధీ ఇచ్చిన హామీలు గూర్చి ప్రజలకు తెలియపరుస్తూ ,గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు వివరించడం జరిగింది.అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 కుటుంబాలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమములో నియోజక వర్గ నాయకులు చింతలపాటి శ్రీను,మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ,గునుకుల గోపాల్ రెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి,దేగ కొండయ్య ,%ర్% సెల్ అధ్యక్షుడు భూక్యా రవి నాయక్, ధరవత్ బాబు,వీరన్న,కొత్త గురవయ్య, గ్రామ శాఖ భూక్యా బాబురావు,భూక్యా కైలాష్, తెజావత్ వెంకటేశ్వర్లు,బాలకృష్ణ, రమేష్,భీమా,భూక్యా రామారావు,రామ,అద్వానీ,పెరం మల్లేశ్వ ర్ర రావు,కలకుంట ఆంజనేయులు,చేకూరి అశోక్ కుమార్, యడపల్లి పుల్లయ్య,బానోత్ శ్రీను, కుమార్ ,నాగరాజు ఇంకా



పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.







## ఏడు దేశాలకు బాస్మతీయేతర బియ్యం ఎగుమతులకు కేంద్రం అనుమతి

- మొదటి పేజీ తరువాయి

దేశీయ ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని జులై 20 నుండి బాస్మతీయేతర తెల్లబియ్యం ఎగుమతి నిషేధించబడింది. తాజాగా, ఏడు దేశాలకు 10,34,800 టన్నుల బాస్మతీయేతర బియ్యాన్ని ఎగుమతి చేసుకోవచ్చునని, నేషనల్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ కింద వీటిని అనుమతిస్తున్నట్లు డీజీఎఫ్‌టీ తెలిపింది. పలు దేశాల ఆహార భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అనుమతులను జారీ చేసింది. ఇంతకుముందు యూఏఈ, సింగపూర్‌లకు బాస్మతీయేతర తెల్లబియ్యం ఎగుమతి చేసేందుకు భారత్ అనుమతించింది.గతవారం కేంద్ర ప్రభుత్వం పారాబాయిల్డ్ రైస్‌పై 20 శాతం ఎగుమతి సుంకాన్ని మార్చి 31, 2024 వరకు పొడిగించింది. పొట్టుతో పాక్షికంగా ఉడకబెట్టిన బియ్యాన్ని పారాబాయిల్డ్ రైస్ అంటారు. ఇక 2022 సెప్టెంబరులో భారత్ బ్రోకెన్ రైస్ ఎగుమతులను నిషేధించింది. వరి పంట కింద విస్తీర్ణం తగ్గడం వల్ల తక్కువ ఉత్పత్తి గురించి ఆందోళనల మధ్య పారాబాయిల్డ్ రైస్ మినహా బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై 20 శాతం సుంకం విధించింది. ఆ తర్వాత నవంబర్‌లో నిషేధాన్ని ఎత్తివేసింది.

## నేడు తిరుమలలో గరుడ సేవ... టీటీడీ విస్తృత ఏర్పాట్లు

- మొదటి పేజీ తరువాయి

దర్శించుకుని వెళ్లాలన్నదే తమ అభిమతమని భూమన పేర్కొన్నారు. స్వామివారి సేవలో పాల్గొనడం అనేది జన్మజన్మల అదృష్టమని అన్నారు. కాగా, తిరుమల క్షేత్రానికి వచ్చే వారు తమకు మెరుగైన రీతిలో మర్యాదలు జరగాలన్న కోరికతో వస్తే అది తప్పిదం అవుతుందని, మనమందరం దేవుని దాసులం అనే దృక్పథంతో కొండపైకి రావాలని సూచించారు. దేవుడి వద్ద మనం ముఖ్యమైన భక్తులం అనే భావనతో వస్తే జరిగేది నష్టమేనని అన్నారు. ఈ సందర్భంగా భూమన ధూర్జటి కవి రాసిన ఓ పద్యాన్ని కూడా వినిపించారు.

## ఘనంగా అరుష్ పుట్టినరోజు వేడుకలు




బీ ఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మనుమడు జనంపల్లి అరుష్ రెడ్డి జన్మదిన వేడుకలు కాలనీ వాసుల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంతరం వార్తలు ప్రచురిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న విలేకరులకు సుమారు 15 మందికి కాలనీ అభివృద్ధికి కి సంబంధించిన మెమొంటు ఇచ్చి శాలువాతో సన్మానించారు. విలేకరులు చిరంజీవి ఆరుశుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీడియా మిత్రులకు కమిటీ సభ్యులకు కాలనీవాసులకు పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్రరావు, తాండవ కృష్ణ, శ్రీధర్, సూర్యనారాయణ, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నారాయణరెడ్డి, రాఘవేందర్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసిన కేఎల్ఎన్...

### అవమానాలు బరించ లేక....

### ఓపిక నశించి పార్టీకి రాజీనామా చేస్తున్నా...

### బీసీ నాయకుడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా....



ద్వితీయ శ్రేణి నాయకులకు బిఆర్ఎస్ పార్టీ లో సముచిత స్థానం కల్పించకపోగా పార్టీలో చేసిన అవమానాలు భరించలేక కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ వార్డు కౌన్సిలర్ కేఎల్ ఎన్ ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. బీసీ వర్గానికి చెందిన నాయకుడు రాజీనామా చేయడంతో నియోజకవర్గంలో పెద్ద చర్చగా మారింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2015 సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు తనకు నామినేటెడ్ పోస్టు ఇస్తానని చెప్పడంతో పార్టీలో చేరానని అన్నారు. అప్పటినుండి పార్టీ అభివృద్ధికి ఎన్నలేని కృషి చేశానని, కౌన్సిలర్స్ అసోసియేషన్ స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల్లో ఉన్న కౌన్సిలర్ని డిఆర్ఎస్ పార్టీలో చేర్పించానని అన్నారు. కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా అనేక నియోజకవర్గాలలో గౌడ కులస్తులను టిఆర్ఎస్ పార్టీలో చేర్పించి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేశానని 2018 ఎన్నికలలో అనేక నియోజకవర్గాలలో ముఖ్యంగా కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అని గెలిపించడంలో ఎనలేని కృషి జరిపినానని అన్నారు స్థానిక సంస్థలలో వివిధ మండలాలలో ఇన్చార్జిగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి జరిపినానని కానీ అప్పటినుండి ఇప్పటివరకు నాకు ఎలాంటి పదవి లభించలేదు ఏ విధంగా కూడా పార్టీ నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి ఫలితములు లభించలేదని కావున తీవ్ర మనస్తాపతో ఓపిక నశించి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి కేఎల్ఎన్ ప్రసాద్ ని ఆయన నివాసంలో కలిశారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని ఆమె ఇచ్చారు. దీంతో సుమారు 500 మందితో త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

# బీర్ల ఐలయ్యకు బ్రహ్మరథం పట్టిన మోటకొండూర్ ప్రజలు

**వలిగొండశుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పట్టణ కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి,డప్పు,డోల్లా,చప్పుళ్లు,కళాకారుల నృత్యం లా మధ్య మోటకొండూరు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 600 మంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరవడం జరిగింది.



## పాతప్రభుత్వ వాహనాల విడిభాగాల వేలం

**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ ::**సైబరాబాద్ లోని పాత ప్రభుత్వ వాహనాల యొక్క విడి భాగాలను 20.10.2023 రోజున ఉదయం 11.30 గంటలకు గచ్చిబౌలి కార్ ప్రధాన కార్యాలయం, సైబరాబాద్ ఎం. టి వద్ద వేలం వేయబడతాయి.కావున పైన తెలిపిన బహిరంగ వేలంలో అత్యధిక బిడ్డర్‌కు అనుకూలంగా మెటీరియల్ అందజేస్తారు. మరింత సమాచారం కోసం సైబరాబాద్ ఆర్ఐ ఎంటీఓ ఎన్.వీరలింగంను 9490617317 ఈ నెంబర్ లో సంప్రదించగలరు.

## చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉప్పల - చారిటబుల్ ట్రస్ట్ (రంగారెడ్డి జిల్లా



**శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల్ మండల్ నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలే సైదయ్య గారి కుమార్తె పోలే శివాని ఆకస్మాత్తుగా మృతి చెందినది, ఈ విషయం స్థానిక గ్రామ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ గారి ద్వారా తెలుసుకొన్న ఉప్పల వెంకటేష్ అన్న గారు వారి కుటుంబానికి దహన సంస్కారాలకు ఆర్థికంగా సేహాయం చేస్తూ... తన ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ అండ్ తలకొండ పల్లి జెట్పీటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000 వెల రూపాయలు మరియు 50 కిలోల బియ్యం దిన సంస్కారాలకు మృతుని కుటుంబనీకీ అందచేశారు... ఈ కార్యక్రమంలో నర్సంపల్లి సర్పంచ్ శ్రీ హనుమాన్ రాథోడ్ గారు, ఆర్కపల్లి ఉప సర్పంచ్ శ్రీ యాచారం బిక్కు గౌడ్ గారు, ఇర్విన్ వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం గారు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీ వద్దేమొని శేఖర్ గారు, పోలే వెంకటయ్య గారు, పోలే జగన్ గారు, గ్రామ ప్రజలు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## దుర్గామాత నవరాత్రులు సందర్భంగా అన్నదానం




**టేకులపల్లి శుభ తెలంగాణ ::**టేకులపల్లి మండలం లోని కొండగలబోడు కురవి వీరన్న ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నదానం చేస్తున్న జర్పుల రాజేందర్ ఆశ దంపతులు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కెలోత్ శంకర్ జర్పుల రాంజీ జార్పుల సంతోష్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ లో చేరిన గణేష్ కుంట, తిరుమలాయ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం గణేష్ కుంట తండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మునావత్ వీరన్న నాయక్, వార్డ్ సభ్యులు మునావత్ రవీందర్, మునావత్ ఈరు, మునావత్ హార్ల, మునావత్ వెంకన్న, మునావత్ రవీ, శంకర్, కిషన్, రమేష్ లు బి అర్ ఎస్ పార్టీలో చేరగా, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.
తిరుమలాయ పల్లి నుండి.. రాయపర్తి మండలం తిరుమలాయపల్లి కాంగ్రెస్ పార్టీ కి చెందిన బండి సాయిలు, వల్లెపు లక్ష్మయ్య, బండి కొమురయ్య, బరిగెల మహేష్, బాషపాక వెంకన్న తదితరులు మంత్రి ఎర్రబెల్లి అధ్వర్యంలో బి అర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు

● ప్రత్యేక పూజలు అందుకున్న దేవి మాత

**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో శాంతినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు బుధవారం రోజున అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా బోబ్బల నర్సిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు తొమ్మిది రోజులలో ప్రతిరోజు ఒక్కో రోజు ఒక్కో అవతారాన్ని సూచించే శక్తి గుణాలను దుర్గామాత యొక్క విభిన్న రూపానికి అంకితం చేయబడింది. అంటే ముఖ్యమైన లక్షణాలను మన సొంత వ్యక్తిత్వాలకు చేర్చ వచ్చు దుర్గాదేవి యొక్క ప్రతి అవతారం ప్రత్యేక



లక్షణాలను మనం నేర్చుకోగలము అని అమ్మవారి పూజారి ప్రసాద్ శర్మ తెలియజేశారు. ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించినట్లయితే కోరిన కోరికలు తీర్చే తల్లి మీ అందు ఉంటుందని కూడా ప్రసాద్ శర్మ తెలియజేశారు.

## బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**టేకులపల్లి శుభ తెలంగాణ :**టేకులపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో కలిసి కోలాటాలతో బతుకమ్మ భానోత్ హరిప్రియ నాయక్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, స్థానిక ఎంపీటీసీ జాలాది అప్పారావు, 1వ వార్డు సభ్యులు నోముల భానుచందర్, భూక్య బాలకృష్ణ, మండల కో ఆప్షన్ మోలాన, అనంతుల శ్రీను,ఆమేడ రేణుక, దారావత్ మంగమ్మ, కుమ్మరి కిరణ్, మాలోత్ పూల్ సింగ్, ఎరుపుల లచ్చు, ముచ్చ జయరాజు, కొట్టే సురేష్, కొండబత్తుల శ్యామ్ లావుడియా నరేష్, తదితరులు పాల్గొన్నారు

## 102 వ రోజు గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర

● బి.ఆర్.ఎస్ నాయకుల అవినీతిని ఒక్కొకటిగా బయట పెడతాం
● అభివృద్ధికి చిరునామా భారతీయ జనతా పార్టీ ,అందరూ ఆశీర్వదించండి
● ప్రతి కాలనీ ,ప్రతి బస్తి అభివృద్ధి చేసి చూపిస్తాం
● .బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**గడపగడపకు బీజేపీ రవన్న ప్రజా యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు లింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో గడప గడపకు తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ,బి ఆర్.ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపిరెడ్డి కాలనీ లో రోడ్లు, డ్రైనేజీ , పార్క్ మంజీర వాటర్ లైన్లు , ఇళ్ళ పట్టాలు, స్ట్రీట్ లైట్స్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసింది బిక్షపతి యాదవ్ మాత్రమేనని, ఈ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చాక కాలనీ కి ఏమి చేయలేదన్నారు , కాలనీ వాసుల ప్రధాన సమస్య వర్షం వచ్చిన ప్రతి సారి రోడ్లు మునిగిపోయే పరిస్తితి, అలాగే నార్నే ఎస్టేట్స్ నుండి వచ్చే లింక్ రోడ్ పని కూడా పెండింగ్ లో ఉంది , పదేళ్లు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు పట్టించుకోలేదు , వీళ్ళ అవినీతిని ఒక్కొక్కటిగా రోజు బయటపెడతామన్నారు, అవినీతి మైన పార్టీకి కాకుండా , అభివృద్ధికి చిరునామా బీజేపీ , మీరందరూ భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసి గెలిపించండి, గెలిచిన వెంటనే ప్రణాలికా బద్ధంగా పని చేసి చూపిస్తానని హామీ ఇవ్వగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులు భారతీయ జనతా పార్టీ పై ఉండాలని కోరారు, అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు, ఈ ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ యాదవ్, రమేష్, నరసింహ , శ్రీశైలం , విజయలక్ష్మి , శ్రీను ,విజయ్, నరసింగ్ యాదవ్ ,ఇమ్రాన్, బీరప్ప, అఖిల్, ఆదిలక్ష్మి, సుశీల, రాజేష్, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎం నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన బాల్య మిత్రులు

● పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



**శుభ తెలంగాణ :**స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ఆరో వార్డులో మంగళపల్లి ఇద్దమ్మ 14 వ తారీకు శనివారము అనారోగ్య కారణంగా రక్త కణాలు క్షేనించిన వెంటనే హాస్పిటల్కు తరలించడం జరిగింది, తొర్రూర్ నుండి వరంగల్ ఎంజీఎం హాస్పటల్ కు వెళ్లడం జరిగింది అక్కడ ఆరోగ్యం మరింత తీవ్రతంగా పెరగడంతో మరణించడం జరిగింది, ఈరోజు ఐదో రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులను మంగళపల్లి నాగరాజు, మంగళపల్లి రవి, మంగళపల్లి యాకయ్య, రమ, ప్రమర్శించడం జరిగింది, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో, వీరస్వామి, భరతు, చిన్నపాక చెరీసు, మంగళపెల్లి స్వామి, ఎం యాకేందర్, తదితరులు పాల్గొన్నారు,

## బహుజనులకు భరోసానిచ్చిన బీఎస్పీ మేనిఫెస్టో

● బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు




**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** బహుజనులకు భరోసనిచ్చిన బీఎస్పీ మేనిఫెస్టో దానిని వంద శాతం అమలు చేస్తాం అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ దర్శనాల మమత అధ్యక్షతన దంతాలపల్లి గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐనాల పరశు రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని తను మాట్లాడుతూ బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు బీఎస్పీ బహుజనుల భరోసా మేనిఫెస్టో బీసీ,ఎస్సీ,ఎస్టీ, ముస్లిం మైనార్టీ అగ్రవర్ణ పేదలలో ఉన్న అన్ని రంగాలలో పనిచేసే వారందరికీ అభివృద్ధి పదం వైపు నడిపించే విధంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు.స్వతంత్ర భారతదేశంలో ఏ పార్టీ కూడా ఇవ్వలేని భరోసాని బీఎస్పీ పార్టీ ఇచ్చిందని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి నాయకత్వంలో బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని అన్నారు.బహుజన రాజ్యంలో సబ్బండ వర్గాలు తల ఎత్తుకొని బతికే విధంగా, బడుగులు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఆర్ఎస్పి తన శక్తినోడ్డి ముందుకు నడిపిస్తారని అన్నారు. డోర్నకల్ లో నీలి జెండా ఎగరేయుటకు బహుజనులంతా సంసిద్ధమవుతున్నారని ఏనుగు గుర్తుకు ఓటేసి బీఎస్పీ అభ్యర్థులను ఆదరించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఈసీ మెంబర్ ఎడ్ల శ్రీను, దంతాలపల్లి మండల అధ్యక్షులు ఏర్పుల పవన్, నాయకులు దాకూరి సోమన్న, సోమరపు మనోజ్, కొమ్ము నరేష్, తన్నీరు అహల్య, దర్శనాల అనిల్, దూరు హరీష్, నెమ్మది నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు చెయ్యని, కెసిఆర్ చేసి చూపించారు.

**శుభ తెలంగాణ :**దేశంలోని ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు. ఈ సందర్భంగా బొడ్రాయి తండా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ వెంకన్న, మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి జరుగుతుందని డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందంటే కేవలం ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే ప్రతి గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో కాంగ్రెస్, భాజపా వంటి పార్టీలకు సాధ్యం కానీ పనులను కేసీఆర్ చేసి చూపించారు...రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్లు ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మించిన పనులను చేశారు అన్నారు రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని భీమాయక్తం చేశారు.




## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ తొర్రూరు మండలం జడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

**శుభ తెలంగాణ :** గౌరవ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సూచనల మేరకు మండలంలోని పోలేపల్లి శివారు చంద్రు తండాకు %దీ=ా% గ్రామ ప్రధాన కార్యదర్శి , గిరిజన విభాగం నాయకుడు అయిన ధరావత్ భాస్కర్ భార్యకు హాస్పిటల్లో శస్త్ర చికిత్స జరిగి హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా ఈరోజు వెళ్లి పరామర్శించలేని.దఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జనార్ధన్ రాజు, టిఆర్ఎస్ నాయకులు పెరటి యాకూబ్ రెడ్డి, %ూఎఖ% తండ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న సర్వన్ తదితరులు పాల్గొన్నారు.



# మీరు ఆర్టీసీ బస్సు ఎక్కబోతున్నారా చూసి ఎక్కండి...

- మీ వద్ద పెన్ను(కలం)ఉందా? అయితే ఇక పై తీసుకవెళ్ళండి..
- నేటి నుంచి ఆర్టీసీ లక్కీడ్రా ప్రారంభం..
- హయత్ నగర్ డిపో - 1 మేనేజర్ జలగం విజయ్..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** హయత్ నగర్ బస్సు స్టాండులో మహిళలు, పురుషులు వేర్వేరుగా డ్రాప్ బాక్సలను ఏర్పాటు చేశారు. మీరు ఆర్టీసీ బస్సు ఎక్కబోతున్నారా అయితే ఇది వెంట తీసుకుపోండి, ఎందుకంటారా అక్కడికే వెళ్దాం మరి.. తెలంగాణ ఆర్టీసీ ఎండి గా మారిన తర్వాత మన సజ్జనార్(వీసి) ప్రయాణికుల కోసం, ఆర్టీసీ అభివృద్ధి కోసం మొదటి నుండి చాలా రకాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రయాణికులను ఆకట్టుకునేందుకు ఎన్నో కొత్త పథకాలు తీసుకువచ్చారు. అందులో భాగంగానే ఈసారి దసరా పండుగకు ప్రయాణం చేసే మహిళా మణులకు, యువతులకు మరో వినూత్న పథకాన్ని ప్రారంభించారు. అదే లక్కీ డ్రా స్కీమ్.. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ నిర్వహిస్తోన్న లక్కీ డ్రా బుధవారం నుంచి ప్రారంభంకానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 30 వరకు కొనసాగుతుందని ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్ తెలిపారు.

**బస్సుల్లో ప్రయాణం చేస్తేనే అవకాశం..!**

టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పేరు, వారి ఫోన్ నంబర్‌ను రాసి వాటిని బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సలలో ప్రయాణికులు వేయాలని ఆయన సూచించారు. బస్టాండ్లు, ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో మహిళలు, పురుషులకు వేర్వేరుగా డ్రాప్ బాక్సలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఎండి ఆదేశాలు ఇచ్చారు.

**10 మంది చొప్పున విజేతల ఎంపిక**

ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11 లక్షల నగదు బహుమతులను సంస్థ అందించనుంది. ప్రతి రీజియన్‌కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు. మొత్తం 110 మందికి ఒక్కొకరికి రూ.9900 చొప్పున బహుమతులను ఇవ్వనుంది.

**కోసమేరుపు..!**

బతుకమ్మ, దసరా పండుగలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు రాఖీ పౌర్ణమి మాదిరిగానే ఈ లక్కీ డ్రా సదుపాయాన్ని వినియోగించుకొని సంస్థను ఆదరించాలని అధికారులు కోరారు.మరి ఇంత పెద్ద అవకాశం(ఆఫర్స్)ఎవరైనా వదులుకుంటారా, అందుకే మొబైల్స్ ఉండటం కాదు, ఇకపై జేబులో ఒక పెన్ను(కలం)కూడా పెట్టుకుని వెళ్లాలని మేం సూచిస్తున్నాము.ఏమో ఏ కలంలో ఏ అదృష్టం ఉందో, ఎవరిని వరించేనో లక్ష్మి దేవత...!

**హయత్ నగర్ డిపో - 1 మేనేజర్ జలగం విజయ్**

బతుకమ్మ, దసరా పండుగలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు రాఖీ పౌర్ణమి మాదిరిగానే ఈ లక్కీ డ్రా సదుపాయాన్ని వినియోగించుకోవాలని, సంస్థలు ఆదరించాలని డిపో మేనేజర్ కోరారు.

# గడప గడపకు కాంగ్రెస్

- గోలియా తండా పంచాయతీలో పర్యటించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు భూక్య స్రవంతి.


**టేకులపల్లి శుభ తెలంగాణ :** టెకుల్లపల్లి మండలంలోని గోలియా తండ



గ్రామపంచాయితీ ప్రతి గడపకు 6 గ్యారెంటీ స్కీమ్ ను తీసుకువెళ్లిన ఇల్లందునియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు, హెచ్.పీ గ్యాస్ అధినేత్రి భూక్య స్రవంతి ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారికి ప్రియతమ నేత సోనియాగాంధీ , ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ,రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ , టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి , సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్ ను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 రూపాయల ఆర్థిక సహాయం, 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15 వేల రూపాయల ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సహాయం, వరి పంటకు 500 రూపాయల బోనస్,గృహ జ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు ఐదు లక్షల ఆర్థిక సాయం ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణం.యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటుచేయూత పథకం కింద అర్హులైన వారికి నెలకు 4000 రూపాయల పింఛను, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ప్రజలకు వివరించారు. తెలంగాణలో ప్రజా సంక్షేమ%శీ% బాగుండి ,సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో బోడ రామచందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో బీఆర్ఎస్ కి భారీ షాక్





- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు
- మండలంలో బిఆర్ఎస్ పార్టీకి కోలుకో లేని ఎదురు దెబ్బ..!
- అసమ్మతి నేతలు కాంగ్రెస్ గూటికేనా..?

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలో అధికార బిఆర్ ఎస్ పార్టి ఇల్లందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ పై అసమ్మతితో ఉన్న స్వంత పార్టీ నేతలు , ప్రజాప్రతినిధులు అనేక సార్లు సిట్టింగ్ ఎమ్మెల్యే హరిప్రియకు టిక్కెట్టు ఇవ్వొద్దని , ఒక వేల ఇస్తే సహకరించమంటూ రహస్య సమావేశాలు పెడుతు వస్తున్నారు . ఈనెల 15 న ప్రగతి భవన్ లో కేసిఆర్ ఇల్లందు సిట్టింగ్ ఎమ్మెల్యేకు బిఫాం ఇవ్వడంతో ఆ పార్టిలో అసమ్మతి మరింత రాజుకున్నట్లయింది. బుదవారం బయ్యారం మండల కేంద్రంలోని జగ్గుతండా ఎంపిటిసి తిరుమల శైలజ నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి మూకుమ్మడిగా అధికార పార్టి నాయకులు నేతలు రాజీనామా ప్రకటించారు. దీనితో బయ్యారంలో బిఆర్ఎస్ పార్టికి గట్టి ఎదురుదెబ్బ గా బావిస్తూ రాబోయే రోజుల్లో వారికి గడ్డుకాలమే అవుతందని పలువురు రాజకీయ నేతలు, స్తానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా సొసైటి డైరక్టర్ తిరుమల ప్రబాకర్ రెడ్డి , మండల సర్పంచుల ఫోరం అద్యక్షుడు పోలే బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యంగ బద్దంగా ఎన్నికైనా ఎమ్మెల్యే తన వంటెద్దు పోకడలతో ఎవరిని లెక్క చేయకుండా, ప్రభుత్వ అభివృద్ది పనులు వస్తే ప్రజాప్రతినిధులకు సంభందం లేకుండా వేరే ప్రాంతాలలో కాంట్రాక్టర్లకు పనులు అమ్మకుంటూ , హరిప్రియ భర్త హరసింగ్ అన్ని తానై ఉండటం వల్ల తాము విసుగు చెందినట్లు ఆరోపిస్తూ 9 మంది సర్పంచులు, 4 సొసైటి డైరక్టర్లు , 2 ఎంపిటిసి లు , 6 ఉపసర్పంచ్లు అధికార పార్టీకి రాజీనామా చేసిన ప్రకటించారు. వారిలో సర్పంచ్లు బయ్యారం -ధనసరి కోటమ్మ, గురిమెళ్ల -వజ్జ అనుసూర్య, సంతులాల్ పోడు తండా -గుగులోత్ శైలజ, తిమ్మపురం--% వజ్జ స్వరూప, కంబాలపల్లి-వట్టం లక్ష్మణ్ రావు, ఉప్పలపాడు - భూక్య పద్మ, నామాలపాడు -%కుంజ కిరణ్, జగ్గతండ -బోడ రమేష్, నర్సాతండా - గుగులోత్ రాజు, ఎంపిటసిలు బయ్యారం- తిరుమల శైలజ, ఇర్సులాపురం - ఏనుగుల అనురాధ, బయ్యారం మండల సొసైటి డైరక్టర్లు తెల్లం బిక్షం- కంబాలపల్లి, తిరుమల ప్రబాకర్ రెడ్డి -% బయ్యారం, చాగర్ల మూడి బాస్కర్- గందంపల్లి, వేల్పుల శ్రీను- బాలజీపేట, బయ్యారం- సూరం సుధాకర్ రెడ్డి , ఉపసర్పంచ్లు బయ్యారం- ఎల్లబోయిన కవిత, జగ్గతండా- గుంజ వీరస్వామి, చర్ల పల్లి- తాటి ల్మిపతి, వెంకటాపురం -సనప నరేష్, కంబాలపల్లి- చాట్ల లక్ష్మి మండలంలోని వివిద గ్రామాల , మండల అధికార పార్టి అధ్యక్షులు , కార్యదర్శులు బత్తిన్ని రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు. వీరి రాజీనామాలతో రాబోయే రోజుల్లో అధికారపార్టికి ఎదురు దెబ్బగానే బావించవచ్చని పలువురు బావిస్తున్నారు.

**శుభ తెలంగాణ :**బుధవారం నాడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల, జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, శిక్షణ తరగతులు, పరిసరాలను పరిశీలించారు,
ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు స్ట్రాంగ్ గ్రూప్ భద్రతా చర్యలు, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, లలో తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత రిటర్నింగ్ అధికారి (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్కు సూచనలు ఇచ్చారు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు మాస్టర్ ట్రేడర్స్ను సిద్ధంగా ఉంచాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు,
అనంతరం పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు,



నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పన ర్యాంపులు త్రాగు నీరు, టాయిలెట్, విద్యుత్, తదితర సౌకర్యాలు అన్నిటిని తనిఖీ చేయాలని ఆదేశించారు,జిల్లా ఎన్నికల అధికారి వెంట పాలకుర్తి రిటర్నింగ్ అధికారి, (అదనపు కలెక్టర్)రోహిత్ సింగ్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి.వెంకటేశ్వర్లు, నాయబ్ తాసిల్దార్ (ఎలక్షన్) %వీ%.రామరావు, మండల గిర్ధవార్ తదితరులు ఉన్నారు.

# వల్మిడి లో కారు జోరు



**శుభ తెలంగాణ ::**జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం బీఆర్ ఎస్ పార్టీలో చేశారు.బీఆర్ ఎస్ పార్టీ లో వీరమల్ల.వెంకన్న (మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు,2014 ఎంపీటీసీ అభ్యర్థి)బొబ్బలి. గోపాల్,(మాజీ వార్డ్ సభ్యులు)రావుల.భీమన్న,(మాజీ%ఖీూజూ%డైరెక్టర్,రేషన్ డీలర్)పెద్దోజు.రమేష్((గ్రామ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు) వీరమల్ల. రామాంజనేయులు(మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు),గంట శ్రీను((గ్రామ ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షులు)వాసూరి. బీరప్ప((గ్రామ కురుమ సంఘం మాజీ అధ్యక్షులు)వాసూరి. సోమయ్య(సీనియర్ నాయకులు)ముత్యం. సైదులు(ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి) చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పంగ. సైదులు, సర్పంచ్ కత్తి. సైదులు, ఉప్ప సర్పంచ్ నీరటి. సోమన్న,దేవస్థాన చైర్మన్ వీరమల్ల. జైహింద్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూజారి. మధు, కొలుపుల సుధాకర్,తండ.శ్రీనివాస్,మోకాటి. సైదులు,తదితరులు పాల్గొన్నారు.



**శుభ తెలంగాణ :**మోత్కూరు పరిధిలోని అనాజిపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె స్వప్న రైతులకు వేలిముద్ర విధానం ద్వారా ఆధార్ ప్రామాణికరణ చేయించుకోవాలని ఈ ప్రక్రియ పత్తి వరి పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్లే కంటే ముందే చేసుకోవాలి అని తెలియచేయడమైనది

# ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

- బతుకమ్మ సంస్కృతిని పరిరక్షించుకొని భవిష్యత్ తరాలకు అందజేయాలి
- ప్రకృతిని ఆరాధించే పండుగ 'బతుకమ్మ'
- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్.శుభ తెలంగాణ :**తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థినీలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినీలు బతుకమ్మలను తీసుకువచ్చి సాంప్రదాయం ఉట్టిపడేలా పాటలతో బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకని కొనియాడారు. పుష్పాలు బాగా వికసించే కాలంలో జల వనరులు సమృద్ధిగా పొంగి పొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుందని విద్యార్థులకు తెలిపారు. భూమి, జలంతో మానవ అనుబంధాన్ని గొప్ప సంబరంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారని వివరించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూల పండగ నిర్వహించడం మన తెలంగాణ గొప్పదనం అన్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతిని పరిరక్షించుకొని భవిష్యత్ తరాలకు అందజేయాలన్నారు. ఉత్సవాలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్ అతిథిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపకులు బి పూజ, డి పూజ, భరత్ కుమార్, సంతోష్ కుమార్, శ్వేత, మమత, యువరాజు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి: సిపిఎం డిమాండ్



**వలిగొండ శుభ తెలంగాణ :**(ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు బుధవారం రోజున మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా రైతులు మార్కెట్లలో ధాన్యం తెచ్చి పోస్తున్న ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు బయట ప్రైవేటు వ్యక్తులకు విక్రయించుకుంటున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే దాన్యం కొనుగోల్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడంతో రైతులు పంట సాగుచేసిన సమయంలో చేసిన అప్పుల్ని తీర్చలేక ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభమవుతావో అర్థం కాక బయట ప్రైవేటు విక్రయదారుల వద్ద తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవాల్సి వస్తుందని అన్నారు మరొకవైపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సిపిఎం పట్టణ నాయకులు కవిడే కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ సభను విజయవంతం చేయండి

**జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్**

**శుభ తెలంగాణ :**మద్దిరాల మండలలోని రెడ్డిగూడెం మరియు రామచంద్రపురం,గుమ్మవెల్లి గ్రామాలలో బూత్ కమిటీ సమావేశంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. గాదరి కిశోర్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిదంగా ఈ నెల 29వ తేదీన తిరుమలగిరి మండల కేంద్రంలో జరుగు సీఎం కెసీఆర్ గారి సభకు భారీగా తరలిరావాలని కోరిన సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర /వెంకన్న మరియు వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఆకుల ఉప్పలయ్య, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ రవీందర్ రావు మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు రైతు బంధు సమితి కోఆర్డినేటర్ మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, బూత్ ఇంచార్జ్లు,100 ఓట్ల ఇంచార్జ్లు మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ అమలుపై పూర్తి అవగాహనతో ఉండాలి





జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె.శశాంక

**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రానున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనింగ్ బృందంతో అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఎన్నికల ప్రత్యేక అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ కమిషన్ వారు జారీ చేసిన ఆదేశాలను ఎన్నికల ప్రత్యేక అధికారులు, సిబ్బంది అమలు చేయాల్సిన అంశాలను ట్రైనింగ్ బృందం అవగాహన పరచాలని అందుకు సంబంధించిన మెటీరియల్ ను తయారు చేసుకొని ప్రతీ ఒక్క అంశం అందులో పొందుపరచి అధికారులకు అర్ధవంతమైన విధంగా తెలియజేయాలని మాస్టర్ ట్రైనర్స్ అందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. ముందుగా శిక్షణ అధికారులు ఎలక్షన్ కమిషన్ వారు కొత్తగా చేర్చిన అంశాలకు సంబంధించిన మాన్యువల్ లో నిశితంగా చదివాలన్నారు. ఎలక్షన్ విధులలో పనిచేసే వివిధ విభాగాలకు చెందిన అధికారులకు, సిబ్బందికి అన్ని రకాల అంశాలు తెలిసేలా బృందాల వారీగా నివేదికలు తయారు చేసి ఇవ్వాలని అన్నారు. విధులలో ఉన్న అధికారులకు, ప్రత్యేక సిబ్బందికి విధులపై అవగాహన శిక్షణ అనంతరం అట్టి అంశాలపై ఏ మేరకు పట్టు సాధించారో పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎలక్షన్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

**సరిహద్దు చెక్ పోస్ట్ లలో అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి::జిల్లా కలెక్టర్ కె.శశాంక**

బుధవారం అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ కె.శశాంక ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి డోర్నకల్ నియోజకవర్గంలోని లింగాల, బంజరా గ్రామాల కూడలి లో, ముల్కలపల్లి గ్రామ సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ కేంద్రాలను తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళి ని పాటిస్తూ, ఎలక్షన్ కోడ్ కు ఉల్లంఘనకు ఎటువంటి ఆస్కారం ఇవ్వకుండా అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రతీ వాహనాన్ని పరిశీలించాలని అన్నారు. ఈ తనిఖీ ల్లో తొర్రూర్ డి.ఎస్.పి జి.వెంకటేశ్వరబాబు, ఆర్వో నరసింహారావు, ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, ఎం.ఆర్.ఓ అశోక్, డి.టి వీరన్న, మునిసిపల్ కమిషనర్ మున్వర్ అలీ, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు పోలీసు సిబ్బంది తడితరులు పాల్గొన్నారు

## భవాని యూత్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భవాని నగర్ లోని భవాని యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బి.ఆర్.ఎస్ రాష్ట్ర యువ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి లు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా పవిత్రమైనది అన్నదానమని అన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతన కార్యక్రమాల్లో ముందు ఉండడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న భవాని యూత్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్ గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, తాడూరి శిరీష పరమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్, భవాని యూత్ కన్వీనర్ బొబ్బిల్ల సుభాష్, యూత్ అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్, నాయకులు ఎంఎస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యుల చూపు యోగానంద్ వైపు.- రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ని కలిసిన వివిధ సంఘాల నాయకులు



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రం లో అతి పెద్ద నియోజకవర్గం అయిన శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బీజేపీ పార్టీ తరుపున, 60 వేలకు పైగా జనాభా కలిగిన ఆర్యవైశ్యులు ఆర్ధికంగా , సామాజికంగా , సేవ రంగంలో అగ్రగాములుగా ఉన్నారు. ఆర్యవైశ్యులు నియోజక వర్గ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని నియోజక వర్గ ఫలితాన్ని నిర్ణయించే విధంగా ఉన్నారు.అయితే గజ్జల యోగానంద్ కు బీజేపీ తరపున అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తే ఒక్క ఆర్య వైశ్యులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల వారు సంఘీభావం వ్యక్తపరుస్తారని నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి అభిప్రాయమని వారు కిషన్ రెడ్డికి తెలియజేశారు.

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



ట్రస్టు కార్యదర్శి ఎంఏ ఖయ్యూం

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి చెందిన ఎండి పర్వీన్ బేగం కూతురు వివాహానికి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, నరసింహ ల చేతుల మీదుగా 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు రాజీవ్ స్మారక ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అబ్బాస్ బేగం ,ఎండి వసీం తదితరులు పాల్గొన్నారు.

## ఏ రాజకీయ పార్టీకి బిజెపితో ఎదుర్కొనే శక్తి లేదు- సి ఎన్ రెడ్డి





- హాజరైన బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి
- రానున్నది రామరాజ్యమే
- ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి

**వలిగొండ శుభ తెలంగాణ :**రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి జనాదరణ పెరిగి ఓటు బ్యాంకింగ్ కూడా మరింత పెరగడంతో భువనగిరిలో కచ్చితంగా బీజేపీ జెండా ఎగురవేస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు సి.ఎన్.రెడ్డి అన్నారు. భువనగిరిలోని ఓ ఫంక్షన్ హాల్ లో మిషన్ తెలంగాణ 2023 ఎన్నికల సమాయత్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్ని మాయ మాటలు చెప్పి ఎన్ని మేనిఫెస్టోలు అమలు కానీ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు ఓట్లు వేసే రోజులు పోయినవని, కెసిఆర్ ప్రవేశపెట్టిన హామీలలో ఏ ఒక్కటి కూడా నిరుపేద ప్రజలకు అందలేదని దీనితో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం మీద అసంతృప్తిగా ఉన్నారని కూడా ఆయన అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి అతి తీవ్రమైన వ్యతిరేకత ఎదురైందని దీనితో దళితులంతా ఏకమై ప్రభుత్వంకి వ్యతిరేకత చూపుతారని కూడా ఆయన అన్నారు. ప్రజలంతా మనమంతా ఒకటేనని హిందూ భావజాలంతో ఉన్న భారతీయ జనతా పార్టీకి పట్టంకట్టే దిశగా నడుం బిగిస్తున్నారని అందుకే భువనగిరి కోటపై బీజేపీ జెండా ఖచ్చితంగా ఎగిరేస్తామని అన్నారు.

## హెూటళ్లలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల విస్తృత తనిఖీలు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల కేంద్రంలోని విజయవాడ జాతీయ రహదారి పక్కన ఉన్న పలు హెూటళ్లు, రెస్టారెంట్లపై బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు హెూటల్స్ లో అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరిమైన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి హెచ్చరించారు. వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించామని తెలిపారు. సేకరించిన ఆహార శాంపిల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు .హెూటల్లో ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు .కల్తీ అని తేలితే చట్టపరమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా బత్తిని నగేష్



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పట్టణ కేంద్రానికి చెందిన బత్తిని నగేష్ గౌడ్ నియామకం అయ్యారు యూత్ కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కూడా చురుకుగా పనిచేస్తూ పార్టీకి సేవలందిస్తున్న ఆయన సేవలను గుర్తించి మండల అధ్యక్షుని పదవి అప్పచెప్పారు తన పట్ల ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవిని కట్టబెట్టినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని నగేష్ గౌడ్ అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు అదేవిధంగా త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి వెళ్లి గెలుపు కోసం కృషి చేస్తానని నగేష్ గౌడ్ అన్నారు ఈ నియామక పత్రాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ అందజేశారు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎలిమినేటి సురేష్ కి ఇంకా తదితర నాయకులకు నగేష్ కృతజ్ఞతలు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుందాం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త వెంకటేశం



**వలిగొండ శుభ తెలంగాణ :** వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్తూ, వాటిని అమలు చేస్తానని హామీ ఇచ్చిన పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. పేద ప్రజల జీవితాలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని దానికోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసే కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డు ఇవ్వలేని ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇవ్వలేని ప్రభుత్వం బీఆర్ఎస్ ను ఇంటికి సాగనంపి వచ్చే ఎన్నికల్లో భువనగిరి ఖిల మీద కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలను ప్రజలకు పిలుపునిచ్చారు

## విద్యా , వైద్యం కి ప్రాధాన్యత ఇవ్వని బీఆర్ఎస్, కాంగ్రెస్

- తీన్మార్ మల్లన్న టీం మండల కన్వీనర్ భూక్య విజయ్




**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టోలు విడుదల చేశాయి అయితే ఇరువురి పార్టీలు విద్యా, వైద్యం ఊసఎత్తలేదు. తీన్మార్ మల్లన్న టీం నర్సింహూలపేట మండల కన్వీనర్ భూక్య విజయ్ నాయక్ మాట్లాడుతు విద్యా,వైద్యంకు 40% శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉచితాలు కాదు ఇచ్చేటివి విద్యా, వైద్యం , సత్వర న్యాయం సరిగా అందించడమే అసలైనా రాజకియతత్వం అని అన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

- నాలుగవ రోజు కూష్మాండ దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత






**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**శరన్నవరాత్రుల్లో భాగంగా రామన్నగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత నాలుగవ రోజుకూష్మాండ దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత. ఆది పకృతికి ఉన్న పంచ మహా స్వరూపాల్లో మొదటిదైన దుర్గాదేవినీ దర్శించుకున్న విగ్రహ దాత దేశపాక శ్రీశైలం సరిత కుటుంబ సభ్యులు మరియు భక్తులు గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా అయ్యగారు నరసింహ చారి మాట్లాడుతూ నవరాత్రుల్లో నాలుగవ రోజు ఎంతో ప్రత్యేకమని మరియు నాలుగవ రోజు కూష్మాండ దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు సంజయ్, రమేష్, మల్లేష్, వీరన్న, వెంకన్న ,ఆంజనేయులు, వివేక్, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లగుర్ల లింగారెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :**తెలంగాణను ప్రత్యేక రాష్ట్రం గా సాధించడం కోసం ఎంతోమంది అమరవీరులుగా నిలిచిపోవడంతో ఇదంతా చూసి చలించి పోయిన ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ప్రజల బాధలు చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగింది. అందువల్ల ఆమె రుణం తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సీనియర్ నాయకులు పూలగూర్ల లింగారెడ్డి న్యూస్ ఇండియా ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రతి ఇంటికి ప్రతి గడపగడపకు తిరిగి వాటి వల్ల ఎంత మేలు జరుగుతుందో ప్రతి కార్యకర్త ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇప్పటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కనీసం ప్రజలకు ఒక రేషన్ కార్డు, ఇండ్లు, పెన్షన్ ఇవ్వలేని టిఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని, అమలు కానీ హామీలను ఇవ్వడంలో కెసిఆర్ కు సాటి ఎవరూ లేరని కూడా ఆయన తెలియజేశారు. అందువల్ల కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి భువనగిరి ఖిల మీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు

# ఇద్దరం ఒక్కటే..!

- పాలేరైనా, ఖమ్మమైనా మాకు రెండు కళ్లు
- శ్రేణులకు ఎప్పుడూ అండగా ఉంటాం
- కాంగ్రెస్ విజయమే మా ఉమ్మడి లక్ష్యం
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఏ కష్టమొచ్చినా మేమున్నాం: మాజీ ఎంపీ పొంగులేటి
- ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ నాయకుల సమావేశం



**ఖమ్మం శుభ తెలంగాణ :** "నాకు ఖమ్మం అయినా... రెడ్డి గారికి పాలేరు అయినా.. మా ఇద్దరికీ ఒక్కటే. అక్కడ ఆయన, ఇక్కడ నేను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఇద్దరం ఒక్కటిగా ముందుకెళతాం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి' అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడారు. పాలేరుకు పెద్ద పాలేరుగా ఉంటానన్న మాట నిలుపుకున్నానని, ఇప్పుడు రెడ్డి గారు కూడా అదేరకంగా అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా ఇన్నేళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నామని, భవిష్యత్తులోనూ ఇదే పద్ధతిని పాటిస్తామని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అనేకమంది రెచ్చగొడతారని, ఎలాంటి పట్టింపులకు పోకుండా కాంగ్రెస్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికారం లేకున్నా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనేక కేసులతో భయభ్రాంతులకు గురిచేసినా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని అభయమిచ్చారు. కాంగ్రెస్ లో అంతా సమిష్టిగా పనిచేసి నిరంకుశ ప్రభుత్వానికి చెంపపెట్టులాగా విజయం అందించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ మాయమాటలతో ఇన్నేళ్లు పాలన సాగించారని విమర్శించారు. అధికార మదం నెత్తికెక్కి అహంకారంతో వ్యవహరిస్తున్న కేసీఆర్ ను ఇంటికే పరిమితం చేయాలని కోరారు. జై కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్ అంటూ తుమ్మల, పొంగులేటి నినాదాలు చేసి శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్ల నరేందర్



**వలిగొండ శుభ తెలంగాణ :**)ధర్మసమాజ్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ నీ ఖారారయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశరదన్ మహరాజు ఈనెల 15వ తేదీన ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాలో ఎంతోకాలంగా పనిచేస్తున్న అట్టడుగు కులానికి సంబంధించిన నిరుపేద వ్యక్తి అయిన నల్ల నరేందర్ కి చోటు కల్పించారు అందులో భాగంగా వలిగొండ మండలానికి ఈరోజు మొట్టమొదటిసారిగా రావడంతో మండల అధ్యక్షులు రాకేష్ మహరాజ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం తెలిపి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వలిగొండ మండలంలో ప్రచారాన్ని మొదలుపెట్టారు ఈ విధంగా నల్ల నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సబ్బండ కులాలకు న్యాయం జరగాలంటే ధర్మసమాజ్ పార్టీకి టార్చిలైటు గుర్తు మీద ఓటు వేసి అధిక మెజార్టీతో తనని గెలిపించాలని అభ్యర్ధాన్ని ప్రచారంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోపి నాయి బ్రాహ్మణ శివ ప్రవీణ్ శ్రీకాంత్ పరశురాం కృష్ణ అరుణ్ నరేష్ ఉపేందర్ నవీన్ వెంకటేష్ మురళి రాజు జహంగీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రక్తహీనత నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

- విద్యార్థినులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ లోతేటి



**పల్నాడు ఇంఛార్జ్ శుభ తెలంగాణ :**చిలకలూరిపేట: పట్టణంలోని సుబ్బయ్య తోట అర్బన్ హెల్త్ సెంటరు నందు జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పాల్గొని, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులో అక్కడికి విచ్చేసిన పేదలకు పరీక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. బంగారు తల్లి పథకము గురించి విద్యార్థులతో, ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమును రక్తహీనత రహితంగా మార్చేందుకు బంగారు తల్లి పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రక్తహీనత ఎక్కువగా మానవ శరీరంలో ఇనుము కొరత వల్ల సంభవిస్తుంది. దీని ఫలితంగా రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువ స్థాయిలో ఉంటుంది. సగటున, 13 -15 శాతం హిమోగ్లోబిన్ మానవ రక్తంలో ఉండాలి. యుక్తవయస్సులో, చాలా మంది బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ పథకములో భాగముగా ఈ ఏడాది ప్రారంభంలో జిల్లా ఐసీడీఎస్ అధికారులు నిర్వహించిన గ్రౌండ్ లెవల్ సర్వేలో 15 ఏళ్లలోపు 7,322 మంది బాలికలకు రక్తహీనత ఉన్నట్లు తేలింది. దీంతో అప్రమత్తమై నిపుణులతో చర్చించి బంగారు తల్లి పథకము గురించి సమీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట తహసిల్దార్ సుజాత, పురపాలక సంఘ డిప్యూటీ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సునీత వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది, ఏఎన్ఎమ్ లు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య సురక్షయే జగనన్న ఆరోగ్య సురక్ష

**పుల్లలచెరువు శుభ తెలంగాణ :**పుల్లలచెరువు మండలం గంగవరం గ్రామపంచాయతీలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బోగోలు వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఇంటింటి సర్వేలో మొత్తంగా ఐదు దశలలో కార్యక్రమాన్ని వాలంటీర్లు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది విజయవంతం చేసేందుకు చురుగ్గా వ్యవహరించాలని ఆయన అన్నారు ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్న ఉచిత చికిత్సలు అనుబంధ ఆసుపత్రి వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలను సర్వేలో గుర్తించి వారి గ్రామాలలో ఆరోగ్య కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ద్వారా వైద్య చికిత్స అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాసు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది గంగవరం సర్పంచ్ జొన్నవరపు వెంకటరెడ్డి,వైస్ ఎంపీపీ కోట్ల రమణారెడ్డి, గంగరాజు, జానారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com